

RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily

అనకాపల్లి | సంపుటి: 2 | సంచిక: 197 | శుక్రవారం | 21-12-2024 | ఎడిటర్ : చింతమనేని అనీల్ కుమార్ | పేజీలు : 8 | వెల : 3.00



## 117 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

విజయనగరం పెన్ సత్తా : జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధి లోని బొడ్డవర చెక్ పోస్టు వద్ద పోలీసులకు అందిన సమాచారం మేర వాహన తనిఖీ లలో 117.100 కి లోల గంజాయిని, బొలేరో వాహనంలో అక్రమ రవాణకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్.కోట పోలీసులు అరెస్టు చేసిసారు. దీని పై జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహిచిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు. ఎస్.కోట పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గురువారం బొడ్డవర చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, ఒడిస్సా రాష్ట్రం నుండి ఇద్దరు వ్యక్తులు కేఎల్ 48 జె 5309 బొలేరో వాహనంలో గంజాయిని కేరళ రాష్ట్రంకు తరలిస్తూ పట్టుబడారన్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారణ చేయగా కేరళ రాష్ట్రంకు చెందిన రామ్ అనే వ్యక్తి ఆదేశాలతో నిందితులు ముందుగా అరకు వచ్చి, అక్కడ వేరే వ్యక్తుల సహకారంతో ఒడిస్సా రాష్ట్రంకు వెళ్ళి, 117.100 కి లోల గంజాయిని కొనుగోలు చేసారన్నారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా వాహనం వెనుక భాగంను ఒక అరగా మార్పు చేసి, దానిలో గంజాయిని డంప్ చేసి, కేరళ రాష్ట్రంకు తరలిస్తుండగా వీరు పట్టు బడ్డారన్నారు. నిందితులు ఎ-2, ఎ-3 ఇరువురు కేరళ రాష్ట్రం త్రిశ్శూర్ జిల్లా చెర్పుకు చెందిన (ఎ-2) అన్సర్ పి.ఎ. అలియాస్ పడిక్కవిట్టి అన్సర్ (36 సం.లు) , (ఎ-3) ఫిరోస్ కే.కే. (28 సం.లు) గార్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి 117.100 కి లోల గంజాయి, బొలేరో వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, రూ.10,310/-ల నగదు సీజ్ చేసామన్నారు. పట్టుబడిన 117.100 కిలోల గంజాయి విలువ రూ. 5,85,500/-లు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో ఈ కేసుతో కేరళ రాష్ట్రంకు చెందిన రామ్తో సహా మరో ఇద్దరికి సంబంధం ఉన్నట్లుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో చేస్తామని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు చెక్ పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్న కారణంగా ఇటీవల గంజాయి పట్టు కోగలుగుతున్నామని, చెక్ పోస్టుల్లో సిబ్బంది పని తీరు బాగుందన్నారు. గంజాయి పట్టుకోవడంలో సమర్ధవంతంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. ఈ సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్. కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్బీ సిఐ లు ఎ.వి.లీలా రావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## టిడిపి పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లో ప్రజల నుండి అర్జీలను స్వీకరణ

మంగళగిరి పెన్ సత్తా డిసెంబర్ 20: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి, పెనుగొండ శాసనస సభ్యురాలు ఎన్ సవిత ఇంద్రా రెడ్డి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ. ఈ సందర్భగా రాష్ట్రం నలు మూలల నుండి వచ్చిన ప్రజలు, మహిళల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని వారికీ సూచించారు.



## అంబేద్కర్ ని తక్కువ చేసి మాట్లాడడం దుర్మార్గం గనిశెట్టి



పరవాడ పెన్ సత్తా డిసెంబర్ 20: పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని తక్కువ చేసి మాట్లాడడం దుర్మార్గమని సిఐటియు జిల్లా గనిశెట్టి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో రాజ్యాంగ నిర్మాత పట్ల బిజెపి వైఖరి దుర్మార్గ మైన వైఖరని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని గనిశెట్టి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి కంకణం కట్టు కుందని మండిపడ్డారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సమర్ధించే వారు, బిజెపి విధానాలను వ్యతిరేకించాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అమిత్ షా పార్లమెంట్ లో మాట్లాడిన తీరు పట్ల వారి వైఖరి వెల్లడించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

## హెల్త్ అసిస్టెంట్ లకు డాక్టర్లు సంఘీభావం



సర్వసిద్ధి పెన్ సత్తా డిసెంబర్ 20: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అన్ని విధాలుగా ఆయువు పట్టుగా వున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని వైద్య ఉద్యోగులందరూ ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. పీ.హెచ్.సీ ఆవరణలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్లు కావాలి, పీ.హెచ్.సీ లకు రావాలి నినాదంతో జరిగిన నిరసన కార్యక్రమంలో వైద్య ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ పీ.హెచ్.సీ డాక్టర్స్ అసోసియేషన్ మద్దతు తో వైద్య ఉద్యోగులు అందరి సంయుక్త సహాకారంతో జరిగిన కార్యక్రమంలో సర్వసిద్ధి పి.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ ఎస్ వి శక్తి ప్రియ, డాక్టర్ ఎన్ వాసంతి సంయుక్తంగా మాట్లాడుతూ కోవిడ్ వంటి ప్రళయంలో ప్రాణాలకు తెగించి సేవలు చేసిన, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అంటువ్యాధులు ప్రభల కుండా తక్షణ సేవల్లోను, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు లోనూ హెల్త్ అసిస్టెంట్ల పాత్ర ప్రధాన మైందన్నారు. ప్రజా ఆరోగ్య పరి రక్షణ కోసమేఎ కాకుండా అందరికీ ఆరోగ్యాన్ని అందించే ప్రాథమిక వైద్యాలయాల్లో అన్ని విధాల సహాయకులుగా హెల్త్ అసిస్టెంట్లు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నో విధాలుగా గ్రామీణ స్థాయిలో ఆరోగ్య రంగానికి మూల స్థంభాలైన హెల్త్ అసిస్టెంట్లను కోర్టు ఆదేశాల సాకుతో ఒక్కసారిగా గొంతు కోసి, ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి పీకేసి నట్టేట ముంచేయడం తీవ్ర అన్యాయమన్నారు. ఇరవై రెండేళ్ల పాటు సుధీర్ఘ సర్వీస్ చేసి 50 ఏళ్ళు దాటిన వయస్సు లో ఉద్యోగం నుంచి బయటకు గెంటెస్తే ఆ ఉద్యోగుల పై ఆధారపడ్డ కుటుంబాలు బ్రతికేదెలా అని, వారికి ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బాధిత హెల్త్ అసిస్టెంట్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ఈ కార్యక్రమంలో కన్నీరు మున్నీరవ్వడం పట్ల వైద్య ఉద్యోగులందరూ తీవ్రంగా స్పందించారు. తక్షణమే ప్రభుత్వం కలగజేసుకుని తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇదే విషయాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులకు పీ.హెచ్.సి ల నుంచి మెయిల్ ద్వారా సమాచారం మెడికల్ ఆఫీసర్లు పంపించాలని, ఉద్యోగులు అందరూ కోరారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ వై.సూర్య కుమారి, ఫార్మా సిస్ట్ రీట రత్నం, ల్యాబ్ టెక్నీషియన్ ఐ.హరినాథ్, హెల్త్ సెక్రటరీ లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### గౌరీ పరమేశ్వరి ఉత్సవం వాయిదా

అనకాపల్లి పెన్ సత్తా డిసెంబర్ 20: పట్టణములో ప్రసిద్ధి చెందిన కుంచావారి గౌరీ పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు నేడు (శనివారం) జరగవలసిన ఉత్సవాలు తుపాను కారణంగా ఈనెల 28 వ తారీ ఖున జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు) ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.



### కార్యాలయం వద్ద చింతమనేని ప్రజా సమస్యల స్వీకరణ

దుగ్గిరాల పెన్ సత్తా డిసెంబర్ 20: దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో పలువురు కూటమి నాయకులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పై వినతులను ఎమ్మెల్యే చింతమనేని కి అందించగా, సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతానని ఎమ్మెల్యే ప్రజలకు భరోసా ఇచ్చారు.



## ముఖ్యమంత్రిని కలిసి ఉత్తమ పురస్కారం పొందిన సర్పంచులు

అనకాపల్లి పెన్ సత్తా డిసెంబర్ 20: భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాద్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం 2024) పొందిన సర్పంచులు, అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి తెలిపారు. అమరావతి సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి కార్యాలయంలో హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో అధికారులు, అవార్డులు పొందిన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ముఖ్యమంత్రి ని కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను, సర్పంచ్ లను అభినందిస్తూ గ్రామీణా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పధకాలను సమర్ధవంతం గా అమలుచేసి, గ్రామ పంచాయతీ లను బివృది చేయాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమం లో నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ రెడ్డి వరహాలబాబు, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ యాదగిరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
తెలుగు దిన పత్రిక
Anakapalli
21-12-2024

# సఫాయి కర్మ చారిలకు చట్టాల ప్రకారం కనీసవేతనాలు అందించాలి

అనకాపల్లి, డిసెంబరు 20 : గ్రామ పంచాయతీలు, పాఠశాలలలో పనిచేసే సఫాయి కర్మచారి (పారిశుధ్య కార్మికులు) లకు కూడా కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనం అందించాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డా.పి.పి. వావా అన్నారు. సంబంధిత అధికారులతో శుక్రవారం మద్యాహ్నం స్థానిక ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు వావా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఫాయి కర్మచారిలకు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, వారికి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకు రుణాలకు ఎటువంటి ష్యూరిటీలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. బ్యాంకు అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారికి రుణాలు మంజూరు చేయాలని, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పశువులు, కోళ్ల తదితర పెంపకం యూనిట్ల మంజూరు చేయవచ్చని, సేవా రంగం లోనూ అనేక అవకాశాలను కల్పించవచ్చని ఆయన చెప్పారు. జాతీయ సఫాయి కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సఫారీ కర్మచారి కుటుంబ సభ్యులకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. సఫారీ కర్మచారి విధివశాత్తు మరణించినప్పుడు తక్షణం కుటుంబ సభ్యులకు ఉద్యోగాన్ని కల్పించాలని ఆయన అన్నారు. దానిలో ఎట్టి జాప్యం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు అవసరమగు దుస్తులు, బూట్లు, చేతి గ్లోవ్స్, నూనె తదితర సామాగ్రిని విధిగా అందజేయాలని ఆయన అన్నారు. హెపటైటిస్ – బి వాక్సిన్ వేయించాలని, నిర్దేశిత సమయంలో వైద్య శిబిరాలను నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు అందవలసిన ప్రతి ప్రయోజనాన్ని విధిగా అందించాల్సిందేనని ఆయన










స్పష్టం చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆయన అన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఇళ్ళు మంజూరు చేయాలని అన్నారు. సఫాయి కర్మచారిలందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు అందించాలని, వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీలలో, పాఠశాలలలో పనిచేస్తున్న సఫాయి కర్మచారిలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని కమిషను దృష్టికి తీసుకురాగా వారికి కార్మికశాఖ చట్టాల ప్రకారం వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కార్మికశాఖ డిప్యూటీ కమీషనరును ఆదేశించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న ప్రయోజనాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డా.పి.పి. వావాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి, జిల్లా పరిస్థితిని వివరించారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి కె. రాజేశ్వరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి, జిల్లా విద్యా శాఖ అధికారి జి. అప్పారావు నాయుడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. సత్యనారాయణ, కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు కె.వసంత రావు, నర్సీపట్నం, యలమంచిలి, మున్సిపల్ కమిషనర్లు, జివియంసి జొనల్ అధికారులు శాఖల వారీగా సఫాయి కర్మచారిల వివరాలు, వారికి అందిస్తున్న ప్రయోజనాలు, సేవలను గూర్చి కమిషనుకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, అదనపు ఎస్పీ ఎం. దేవప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు, సంఘ ప్రతినిధులు, సఫాయి కర్మచారిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

పరవాడ పెన్ సత్తా డిసెంబర్ 20: ఎన్టీపీసీ సింహాద్రి ఎం.ఎస్.ఎం.ఈ విక్రేతలు, కాంట్రాక్ట్స్ అండ్ మెటీరియల్స్ డిపార్ట్ మెంట్ 2024 స్పెషల్ వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ 2024 ని శుక్రవారం నాడు శకుంతలం ఆడిటోరి యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఎస్.ఎం.ఈ డిఎఫ్ఎ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రమౌళి జంగం పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథి చంద్రమౌళి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలు, సేకరణ ప్రక్రియల పై విలువైన అంతర్దృష్టితో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) సాధికారతే ఈ యొక్క కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం, హైదరాబాద్ నుండి అనేక మంది ఎంఎస్ఎంఈ విక్రేతలను ఒకచోట చేర్చి ఎస్సీ/ఎస్టి, మహిళా పారిశ్రామిక వేత్తల పై ప్రత్యేక దృష్టి సారించింది అని, కార్యక్రమంలో పాల్గొనే వారికి ప్రభుత్వ పబ్లిక్ ప్రోక్యూర్మెంట్ పాలసీ, ఎన్టీపీసీ యొక్క సేకరణ ప్రక్రియలు, అలాగే జెమ్, ట్రెడ్స్ వంటి ప్లాట్ఫారమ్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఎన్టీపీసీ సింహాద్రి ప్రభుత్వ రంగ అవకాశాలలో ఎంఎస్ఎంఇల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ సమగ్రతను పెంపొందించడంలో నిబద్ధతను నొక్కి చెప్తూ క్లిష్టమైన జ్ఞాన వనరులతో విక్రేతలను సన్నద్ధం చేయడం ద్వారా, ఎన్టీపిసి స్థిరమైన వ్యాపార వృద్ధికి మద్దతునిస్తూ ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్హెచ్ఓ హెడ్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, సమీర్ శర్మ (సీజీఎం ప్రాజెక్ట్ హెడ్ ఎన్టీపీసీ సింహాద్రి) రష్మి రంజన్, పరిదా సి.జి.ఎం, ఎన్ టి పి సి సీనియర్ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.









# గౌరీ పరమేశ్వరుల ఉంజల్ సేవ

అనకాపల్లి పెన్ సత్తా డిసెంబర్ 20: గౌరీ పంచాయతన దేవస్థానం నందు గౌరీ పరమేశ్వరుల శుక్రవారం199 వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమాన్ని దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేద విదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో ఆళ్ల వెంకట సత్యప్రసాద్, ఆళ్ల రామలక్ష్మి నర్సింగ రావు, ఆళ్ల మోహన్ శివశంకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అతిథులుగా గౌరీ గీత మహిళా మండలి, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్య నారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.





# ఉప్పవరంలో రెవెన్యూ సదస్సు

అచ్యుతాపురం పెన్ సత్తా డిసెంబర్ 20: మండలం లోని ఉప్పవరం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పవరంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. శుక్రవారం సీనియర్ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ కూలిశెట్టి సత్తిబాబు నేతృత్వంలో ెంవెన్యూ సదస్సు



జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న రైతులు వాళ్ళ యొక్క భూముల సమస్యలు సరి చేసుకోవడానికి ఈ సదస్సులో దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, జనసేన అధ్యక్షులు చిన్ని దొరబాబు, మాజీ సర్పంచ్ భీముని వెంకటేశ్వ రావు, ఉప సర్పంచ్ అడపా మహాలక్ష్మి నాయుడు, నీటి సంఘం ఉపాధ్యక్షులు కాయల వసంత రావు, వీఆర్వో జగన్నాథ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ కి ఎనర్జీ కన్జర్వేషన్‌లో సిల్వర్ కేటగిరీ అవార్డు

పరవాడ పెన్ సత్తా డిసెంబర్ 20: ఎన్టీపీసీ సింహాద్రికి ఎనర్జీ కన్జర్వేషన్‌లో ప్రతిష్టాత్మక రజత కేటగిరీ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఏపీ ఎస్ఈసీఎం) శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అవార్డు ని థర్మల్ పవర్ ప్లాంట్ లోపల శక్తి సంరక్షణ, శక్తి సామర్థ్యం ఉత్పత్తి పై 2024 సంవత్సరానికి ఎన్టీపీసీ సింహాద్రి కి






అందజేసింది. ఈ అవార్డుని ఎన్టీపీసీ సింహాద్రి తరపున నవీన్ కిషోర్ ఏజీఎం (ఈఈ ఎంజి) పాల్గొని కె. విజయానంద్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వం ఇంధన శాఖ నుండి అందుకున్నారు. ఈ ఘనత ఎన్టీపీసీ సింహాద్రికి వనరుల వాడకంలో ఉన్న నిబద్ధతకు, స్థిరత్వం పట్ల తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, శక్తి అభ్యాసాలు, కార్యాచరణ నైపుణ్యం, దాని కీర్తిని మరింత పటిష్టం చేస్తుంది శక్తి సామర్థ్య కార్యక్రమాలలో అగ్రగామి అని నవీన్ కిషోర్ అన్నారు.

# సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో సంకల్పం అవగాహన



పరవాడ పెన్ సత్తా డిసెంబర్ 20: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పరవాడ సబ్ డివిజన్, డిఎస్పీ కె.వి. సత్యనారాయణల ఆదేశాల మేరకు పరవాడలో గల అన్ని స్కూళ్లలో విద్యార్థిని, విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్, లైసెన్స్ లేని డ్రైవింగ్ వంటి విషయంల పై అవగాహన కార్యక్రమంను సంకల్పం పేరుతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ కార్యక్రమం లో భాగంగా పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ ని సందర్శించి, స్కూల్ విద్యార్థుల తో ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి, లైసెన్స్ లేని వాళ్లు మోటర్ బైక్ లు నడిపితే ఎంతటి నేరమో, మాదక ద్రవ్యాలు ఎలా బానిసలు అయిపోతున్నారు అనే విషయాల పై చిన్నారులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ సీతాలక్ష్మి, సీఈఓ కె. నిశాంత్, పరవాడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



Anakapalli
21-12-2024
PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
తెలుగు దిన పత్రిక


## విద్యార్థులకు విద్యుత్తుపై అవగాహన సదస్సు

చోడవరం పెన్ సత్తా డిసెంబర్20: మండలంలోని నరసాపురం గ్రామంలో కస్తూర్బా పాఠశాలలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తు వినియోగం, విద్యుత్తు ఆదాపై నిర్వహించిన సదస్సులో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు చోడవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.కుమార్ గౌరీ ప్రసాద్, రూరల్ ఏఈ ఉదయ్ కుమార్ బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి ఏ.సుప్రజ, రెండవ బహుమతి ఎన్.జాహ్నవి, మూడవ బహుమతి ఎస్.సమత కైవసం చేసుకోగా వారిని చోడవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గౌరీ ప్రసాద్ అభినందించి బహుమతులు అందజేశారు. అలాగే చిత్రలేఖనం పోటీల్లో కె.యామిని, ఎస్.శృతిక, జి.శ్యామ్ సుందరి విజేతలుగా వారికి వరుసుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ వై.సంధ్య, విద్యుత్తు శాఖ సింగంపల్లి రవి, లైన్ ఇన్స్పెక్టర్ తాతబాబు,లైన్ మాన్ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



## రేపు బ్రాహ్మణ పరిచయ వేదిక

చోడవరం పెన్ సత్తా డిసెంబర్20: స్థానిక శ్రీగాయత్రీ బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 22న బ్రాహ్మణ వధూవరులకు శ్రీలక్ష్మీ నారాయణ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కందర్ప కృష్ణమూర్తి (క్రిష్టప్ప), అధ్యక్షులు పుట్రేవ్ శ్యాంప్రసాద్ తెలిపారు. విశాఖపట్నం లక్ష్మీనారాయణ పరిచయ వేదిక, చోడవరంలోని శ్రీగాయత్రీ బ్రాహ్మణ సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో భమ్మిడిపాటి వారి వీధిలో బ్రాహ్మణ భవనం నందు ఈనెల 22న ఆదివారం ఉదయం పది నుండి ట్రస్ట్ అధ్యక్షులు పుట్రేవ్ శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, కార్యదర్శి వింజమూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక జరగనున్నదని ఈ అవకాశాన్ని బ్రాహ్మణ బంధువులు, వధూవరులు అందరు వినియోగించుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాలకు 9440372490 నెంబర్లో సంప్రదించాలని పేర్కొన్నారు.



## టిడిపి సభ్యత్వ నమోదు

చోడవరం పెన్ సత్తా డిసెంబర్20: స్థానిక కోటవీధిలో టిడిపి చోడవరం పట్టణ ప్రధాన కార్యదర్శి ముడుసు గోవింద ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదులు ముమ్మరంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆదేశాలు మేరకు పార్టీ క్యాడర్ అంతా వివిధ ప్రాంతాల్లో సభ్యత్వ నమోదులు చేయిస్తుండగా కోటవీధిలో పార్టీ ప్రధాన కార్యదర్శి ముడుసు గోవింద, మాజీ పంచాయతీ వార్డు మెంబర్ ముడుసు హిందూ ఆధ్వర్యంలో పలువురికి ఇంటింటికి తిరిగి టిడిపి సభ్యత్వ నమోదులు జరిపించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, రావాడ శ్రీను, బొబ్బిలి ప్రసాద్, బండి ప్రసాద్, రావాడ శివ, జొన్నాడ దుర్గారావు, పసిగాడ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిఐ అప్పలరాజు

చోడవరం పెన్ సత్తా డిసెంబర్20: సంక్రాంతి పండగ సమీపిస్తునందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చోడవరం సిఐ పి.అప్పలరాజు తెలిపారు. ఎవరైనా ఇంటి తాళాలు వేసి ఎక్కడికైనా వెళ్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, అలా ఇస్తే ఆ ఇంటిపై నిఘా వేస్తామని పేర్కొన్నారు. చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని దానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అలాగే బైకులు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని, బైకులు సైతం చోరీకి గురి అవుతున్నాయని అటువంటి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు లని సూచించారు. అలాగే వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేకుంటే ఫైన్ విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలి అంటే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అలాగే మైనర్లు వాహనాలు నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా వారిపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.



## సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన

చోడవరం పెన్ సత్తా డిసెంబర్20: విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో కోమల్లపూడి గ్రామంలో ఉన్న శ్రీషిరిడి సాయిబాబా ఆలయం వద్ద భారీగా అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ప్రతి వారం బాబా ఆలయం వద్ద అన్న సంబరాధన నిర్వహిస్తున్నట్లు గేదేల సత్యనారాయణ తెలిపారు. గుడి వద్ద ఉదయం నుండి పూజలు మధ్యాహ్నం అన్న సమారాధన, సాయంత్రం పూజలు నిర్వహిస్తున్నామని సత్యనారాయణ పేర్కొన్నారు.

